ప్రజాశక్తి
శుక్రవారం 09 ఫిబ్రవరి 2024 5
కర్నూలు

ఇదేనా సామాజిక న్యాయం..?

- సమన్వయకర్తల మార్పు పేరుతో ఎస్సీ, బీసీలకు అన్యాయం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అధికార పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్తల మార్పులో వారే టార్గెట్‌గా ముందుకు వెళ్లింది. ఎస్సీ, బీసీ, మైనార్టీలే ఎజెండాగా సిట్టింగ్ ఎమ్మెల్యేలను సమన్వయకర్తల బాధ్యతల నుంచి తప్పించింది. అధికార పార్టీలో ముందు నుంచీ ఒకే సామాజికవర్గానికి చెందిన నాయకుల ఆధిపత్యం కొనసాగుతోంది... సామాజిక న్యాయం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రాధాన్యత అంటూ వైసిపి అధిష్టానం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మరోపక్క స్వయంగా ఎదుగుతున్న ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులకు చేయూత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఇది ప్రత్యక్షంగా కనబడుతోంది.

అధికార వైసిపి రాబోయే ఎన్నికల కోసం పలు ప్రాంతాల్లో నియోజకవర్గ సమన్వయకర్తలను మార్పు చేసింది. ఈ మార్పులు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనూ చోటు చేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలను తప్పించి వారి స్థానంలో కొత్త వారిని నియోజకవర్గ సమన్వయకర్తలుగా నియమించింది. అందులో ప్రధానంగా ఎస్‌సి, బిసి, మైనార్టీలే ఎజెండాగా మార్పులు చేశారనే విమర్శఉంది. అధికార పార్టీలో ముందుకు నుంచీ ఒకే సామాజికవర్గానికి చెందిన నాయకుల ఆధిపత్యం కొనసాగుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండు ఎస్‌సి నియోజకవర్గాలు ఉండగా రెండు చోట్లా పాత వారిని తప్పించి కొత్త వారిని నియమించారు. కోడుమూరు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జరదొడ్డి సుధాకర్‌ను తప్పించి ఆ స్థానంలో డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. ముందు నుంచి కోడుమూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేను స్వతంత్రంగా పనులు చేయకుండా కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధిపత్యం కొనసాగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న సుధాకర్‌ను తప్పించడంలో కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పాత్ర కీలకంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. ఇందు కోసం నేరుగా సిఎంను కూడా హర్షవర్ధన్ రెడ్డి కలిసినట్లు సమాచారం. డాక్టర్ సుధాకర్ ప్రజల మధ్య తిరిగి స్వతహాగా కేడర్‌ను తయారు చేసుకోవడాన్ని రెడ్డి సామాజిక వర్గం జీర్ణించుకోలేదని స్థానికులు విమర్శిస్తున్నారు. తనను కాదని ఇతరులకు టికెట్ కేటాయించడంతో అప్పటి వరకూ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మధ్య తిరిగిన సుధాకర్ ఒక్క సారిగా ఊరకుండిపోయారు. నందికొట్కూరు నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్‌ను తప్పించి ఆ స్థానంలో డాక్టర్ దారా సుధీర్‌ను నియమించారు. ఆ నియోజకవర్గంలో ముందు నుంచి ఎమ్మెల్యేకు, ప్రస్తుత శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. అందులో భాగంగానే ఆర్థర్‌ను తప్పించాలని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముమ్మర ప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. స్వయంగా సిఎం దగ్గరకు వెళ్లి ఆర్థర్‌ను తప్పించాలని సిద్ధార్థరెడ్డి కోరినట్లు సమాచారం. నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా ఉన్నా రెడ్ల ఆధిపత్యమే కొనసాగుతోందనే విమర్శ ఉంది. తనను కాదని ఇతరులకు టికెట్ కేటాయించడంతో అప్పటి వరకూ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మధ్య తిరిగిన ఆర్థర్ ఉన్నఫలంగా సైలెంట్ అయిపోయారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రస్తుతం కార్మిక శాఖ మంత్రిగా ఉన్న గుమ్మనూరు జయరాంను తప్పించి ఆ స్థానంలో చిప్పగిరి జడ్‌పిటిసి విరూపాక్షిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. జయరాంకు కర్నూలు పార్లమెంటు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇస్తామని ప్రకటించారు. తీరా ఆయనను కాదని కర్నూలు మేయర్ బివై.రామయ్య పేరును ప్రకటించారు. దాంతో అప్పటి నుంచి మంత్రి జయరాం అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇలా సమన్వకర్తలను తప్పించడంలో అధికార వైసిపి ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్‌సిలు, బిసిలనే టార్గెట్ చేస్తూ సమన్వయకర్తలను మార్పు చేశారనే చర్చ నడుస్తోంది. మరో వైపు కర్నూలులో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్‌కు టికెట్ రాకుండా కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అధిష్టానం మాత్రం కర్నూలులో మైనార్టీ ఓట్లు అధికంగా ఉన్న దృష్ట్యా మళ్లీ హాఫీజ్ ఖాన్‌కే టికెట్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు ఆయనకే టికెట్ ఖరారైనట్లు సమాచారం.

సందడే.. సందడి...

- కనులపండువగా ప్రారంభమైన బాలోత్సవం
- పట్టుదల, తపనతో విజయం : ఇన్‌ఛార్జి డిఇఒ శ్యామూల్ పాల్

సభలో మాట్లాడుతున్న అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

కర్నూలు బాలోత్సవం గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. 3వ పిల్లల పండగతో కర్నూలు నగరంలోని మాంటిస్సోరి ఇండస్ పాఠశాలలో సందడి నెలకొంది. తొలుత ఇన్‌ఛార్జి డిఇఒ శామ్యూల్ పాల్ జాతీయ జెండాను, బాలోత్సవం గౌరవాధ్యక్షులు జి.పుల్లయ్య కర్నూలు బాలోత్సవం జెండాను ఎగురవేశారు. కల్యాణమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలోత్సవం అధ్యక్షులు డాక్టర్ కె.బడేసాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ సభలో ఇన్‌ఛార్జి డిఇఒ శామ్యూల్ పాల్ మాట్లాడారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని తెలిపారు. సాంస్కృతిక అంశాల పట్ల అవగాహన, పట్టు ఉంటే చిన్న నాటి నుంచే నైతిక, మానవత విలువలు అలవడుతాయని చెప్పారు. తాను ఛాలెంజింగ్‌గా తీసుకుని కష్టపడి చదివిపైకి వచ్చానన్నారు. ఈ బాలోత్సవం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో కరికులాన్ని అందుకోలేక విద్యార్థులు వివిధ భావోగ్వేదాలకు గురవుతున్నారని చెప్పారు. జ్ఞానం అందరిలో ఉంటుందని, ఆ జ్ఞానాన్ని వెలికితీయడమే ఉపాధ్యాయుల పని అని తెలిపారు. దానిని బట్టి విద్యార్థులకు చదువు వస్తుందని చెప్పారు. ప్రస్తుతం రకరకాల విద్యా విధానాలు వచ్చేశాయని, పిల్లలకు బట్టీ చదువులు అలవాటు అయిపోయాయని తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఉన్న ప్రతిభను వెలికితీసే వారు కరువయ్యారన్నారు. విద్యార్థులను మోటివేట్ చేయాల్సింది ఉపాధ్యాయులేనని తెలిపారు. విద్యార్థులు వినయ, విధేయతలు అలవర్చుకోవాలని, సాంకేతికతను సరైన రీతిలో మాత్రమే వినియోగించుకోవాలని చెప్పారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వక వాతావరణాన్ని పాటించాలని తెలిపారు. బాలోత్సవం గౌరవాధ్యక్షులు, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ... పట్టుదల, కృషి ఉంటే మనిషి ఏదైనా సాధించగలడన్నారు. 'జ్ఞానం' పుస్తకం ద్వారా వస్తుందని, జనరల్ నాలెడ్జ్ లోకంలో తిరగడం ద్వారా వస్తుందని తెలిపారు. ఎన్ని మార్కులు వచ్చినా లౌకిక జ్ఞానం లేకుంటే ఉపయోగం లేదన్నారు. పరీక్షల కోసమే చదివితే ఏమీ సాధించలేమన్నారు. లోక జ్ఞానాన్ని సాధించడం కోసం చదవాలని సూచించారు. చదువొక్కటే జ్ఞానం కాదన్నారు. బాలోత్సవం సలహాదారులు, టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ... అందరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. అనేకానేక అపజయాలు కూడా భవిష్యత్తులో వచ్చే విజయానికి పునాది రాళ్లవుతాయని తెలిపారు. అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ... కర్నూలు బాలోత్సవం అత్యంత వైభవంగా జరుగుతోందన్నారు. విద్యార్థులకు చిన్న నాటి జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. అందరి ఆశీస్సులతో బాలోత్సవాన్ని మరింత విస్తరింపజేయాలని, దాని ద్వారా విద్యా వ్యవస్థలో మార్పులు వస్తాయని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈనాటి విద్యా వ్యవస్థలో సృజనాత్మకత కొరవడిందని తెలిపారు. అన్ని అంశాలనూ నేర్పేది చదువు అని, ప్రస్తుతం విద్య కొన్ని అంశాలకే మరిమితమైందని చెప్పారు. గురువారం విద్యార్థులకు క్లాసికల్ డ్యాన్స్, వ్యాస రచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. మాంటిసోరి విద్యాసంస్థల సిఇఒ విల్సన్, కర్నూలు బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జెఎన్.శేషయ్య, కల్చరల్ కార్యదర్శి ఎంపి.బసవరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కెంగార మోహన్, ప్రయివేట్ విద్యాసంస్థల యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వాసుదేవయ్య, రవీంద్ర టాలెంట్ స్కూల్స్ అధినేత పిబివి.సుబ్బయ్య, యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఖాజా హుస్సేన్, అధ్యక్షులు సుధీర్ రాజు, సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఆవుల బసప్ప, జనవిజ్ఞాన వేదిక సమత కన్వీనర్ రమాదేవి పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డిఇఒ శ్యామూల్ పాల్

కల్యాణమ్మకు నివాళులర్పిస్తున్న అతిథులు

డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నేడు డిఇఒ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖ అధికారిగా సామేలు శుక్రవారం బాధ్యతలను స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆయన మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి విద్యాశాఖ అధికారిగా విధులను నిర్వహిస్తున్నారు. ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా ఆయన జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన తొలుత చిత్తూరు జిల్లా మదనపల్లి డిప్యూటీ డిఇఒగా పోస్టింగ్ పొందారు. చిత్తూరు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా పనిచేశారు. డిఇఒగా పదోన్నతి పొంది అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. అక్కడే డిఇఒగా బాధ్యతలు నిర్వహిస్తూ కమిషనరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. కొన్ని రోజులపాటు ఎలాంటి పోస్టింగ్ లేకుండా ఉన్నారు. అనంతరం పల్నాడు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారిగా, మోడల్ స్కూల్స్ డిప్యూటీ డైరెక్టర్‌గా విధులను చేపట్టారు.

ఆర్‌యులో భవనాల పరిశీలన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఇవిఎంలను భద్రపరుచుటకు స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ హాళ్లకు రాయలసీమ యూనివర్సిటీలోని భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య గురువారం పరిశీలించారు. అక్కడ భవనాలు అందుబాటులో ఉన్న వాటిపై వర్సిటీ అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. వెంటనే భవనాలకు సంబంధించిన నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

వినియోగదారులకు మంచి సేవలు అందించాలి

ఉత్తమ సర్కిల్‌గా అవార్డు పొందినందుకు అభినందనలు.

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు ఎపిఎస్‌పిడిసిఎల్ ఉత్తమ సర్కిల్ గా అవార్డులు పొందినందుకు కర్నూలు సర్కిల్ సిబ్బంది ఎస్ఇకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గురువారం కర్నూలు విద్యుత్ భవన్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథిగా సిఎండి కె. సంతోష్ రావు హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తుఫాన్ సందర్భంగా కర్నూలు సర్కిల్ నుండి దాదాపు 200 మంది వచ్చి మంచి సేవలకు గుర్తింపుగా సిఎండి తమ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, అవార్డులు అందించేందుకు వచ్చానన్నారు. ఎపిఎస్‌పిడిసిఎల్ రెండుసార్లు అన్ని విభాగాల్లో ఉత్తమ సేవ అందించి మొదటి స్థానం కర్నూలు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. వినియోగదారులకు మంచి సేవలు అందించి ముందు ఇలాగే సాగాలని ఆయన ఆకాంక్షించారు. మంచి సేవలు అందించినందుకు గుర్తింపుగా అందరిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అవార్డులను ప్రదానం చేశారు. విద్యుత్ ఇఇలు, ఎడిఇలు, ఎఇలు తుఫాన్‌లో పాల్గొన్న 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ మొత్తం అభూత కల్పన

మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశకి-కర్నూలు హాస్పిటల్



సరైన అంచనాలు లేకుండా బడ్జెట్ కేటాయించారని వాస్తవ ఖర్చుతో పోలిస్తే భారీ వ్యత్యాసం ఉందని తెలుగుదేశం పార్టీ పాణ్యం ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకట రెడ్డి విమర్శించారు. గురువారం కల్లూరు అర్బన్ మాధవినగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గౌరు చరిత,వెంకట రెడ్డి మాట్లాడుతూ నిర్ణీత దిశలో ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించే ప్రధాన సాధకం వార్షిక బడ్జెట్ అని, అంత ప్రాధాన్యత కలిగిన బడ్జెట్లను రూపొందించి అమలు పరచటం పట్ల ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో గత ఐదేళ్లుగా వ్యవహరించిందని అని అన్నారు. మైనార్టీలకు బడ్జెట్ పేరుతో దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బుగ్గన అంకెలతో గారడీ చేస్తున్నాడని విమర్శించారు. రూ .13వేల కోట్ల రెవెన్యూ లోటును రూ 44వేల కోట్లకు, రూ,35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని అన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమీ లేవని అన్నారు. వైసిపి హయాంలో ఎపిలో అప్పులు రెట్టింపు అయ్యాయని ప్రస్తుతం ఎపి అప్పు రూ.11.58 లక్షల కోట్లని 2019లో టిడిపి తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు పెరిగిందని తెలిపారు. జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు. వైసిపి హయాంలో తీసుకొచ్చిన ప్రతిస్కీము ఓ స్కామ్‌గా మారిందన్నారు. వైసిపి హయాంలో ధరల పెంపు పన్నుల భారం రిజిస్ట్రేషన్ ఛార్జీలు మోత విద్యుత్ ఛార్జీల వడ్డన ఎక్కడా రాజీపడకుండా ప్రజలపై భారం వేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో రూ.వెయ్యి కోట్ల అవినీతి జరిగిందని, నాడు నేడు పేరుతో స్కూల్స్‌కు రంగులు వేసి రూ.3 వేల కోట్ల అవినీతి చేశారని, జగన్న విద్యా దీవెనలో రూ.7 లక్షల మంది విద్యార్థులకు కోత విధించారన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

విద్యుత్ సౌధ ఎదుట కాంట్రాక్ట్ కార్మికులకు ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్తు సౌధ (ఎస్సీ ఆఫీస్) దగ్గర గురువారం ధర్నా చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంజి బాబు మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టు విధానం రద్దుచేసి నేరుగా విద్యుత్ సంస్థ నుండే వేతనాలు చెల్లించాలని కోరారు. మీటర్ రీడర్స్‌కు , హమాలి కార్మికులకు పీస్ రేటు విధానం రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కొత్తగా ఎక్కిన షిఫ్ట్ ఆపరేటర్లకు , వాచ్మెన్ల స్థానం నుండి కొత్తగా ఆపరేటర్లుగా ప్రమోట్ అయిన వారికి పాత వారితో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న వాచ్‌మెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి దిగి రాకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. యూనియన్ నాయకులు రామాంజనేయులు ఎమ్మిగనూరు డివిజన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీకాంట్రాక్టు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డివిజన్ కార్యదర్శి ప్రవీణ్, ఆదోని డివిజన్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డివిజన్ కార్యదర్శి మాబు, జిల్లా నాయకులు చలపతి, మోహన్, సిఐటియు జిల్లా నాయకులు ప్రభాకర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సోమశేఖర్ ,రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ ఎదుట ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

రౌండ్ టేబుల్ సమావేశంలో రైతు , కార్మిక సంఘాల నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కేంద్ర కార్మిక సంఘాలు, జాతీయ కిసాన్ మోర్చా, రైతు సంఘాలు తలపెట్టిన ఈ నెల 16 నిర్వహించే గ్రామీణ బందును జయప్రదం చేయాలని నేడు కర్నూల్ సిపిఐ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఎఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంపన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పి.రామచంద్రయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, ఎస్‌టియు జిల్లా కార్యదర్శి అఖండ, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి ఎపి రైతుసఘం జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ, వ్యకాసం జిల్లా కార్యదర్శి కెవి.నారాయణ, టిఎన్‌టియు సి జిల్లా నాయకులు నరసింహులు, రైతు స్వరాజ్య వేదిక జిల్లా కార్యదర్శి పోతుల శేఖర్ ప్రసంగించారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు ఆపడంలోనూ,రైతుల సమస్యలు పరిష్కరించడంలోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొడుతూ, మారణ హోమాన్ని సృష్టిస్తున్నారు. దేశంలో లౌకిక తత్వాన్ని కాపాడుకునేందుకు రైతుల ఆత్మహత్యలు ఆపడానికి, డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులో భాగంగా పంటలకు సిప్లస్‌టు 50శాతం అమలు చేయాలని, రైతుల అప్పులను రద్దు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, విద్యుత్ రంగ ప్రవేటీకరణ బిల్లును రద్దు చేయాలని, రైతు మోటార్లకు మీటర్ల బిగించే విధానాన్ని రద్దు చేయాలని ప్రధాన డిమాండ్లతో ఈ నెల 16 జరుగు జాతీయ గ్రామీణ బందును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకష్ణ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మునెప్ప మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కార్మిక కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000 అమలు చేయాలని, కార్మికులను జయలకు పంపే ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు నూతనంగా తీసుకొచ్చిన జిఒ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని , ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్లతో తలపెట్టిన గ్రామీణ బందును విజయవంతం చేయడానికి కర్నూలు జిల్లా ఉద్యోగ కార్మికులు సన్నద్ధం కావాలనివారు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. నారాయణ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగినంత బడ్జెట్ కేటాయించి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు పెట్టాలన్నారు. ప్రతి కార్మికుడికి రోజుకి రూ.600 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. బంద్ విజయవంతం చేయడానికి జిల్లాలోని పత్తికొండ, ఆదోని ,రెవెన్యూ డివిజన్ సెంటర్లలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, ప్రతి నియోజకవర్గంలో కార్మిక సంఘాలు రైతు సంఘాలు ప్రజాసంఘాలతో సమావేశాలు నిర్వహించి గ్రామీణ బందుకు సిద్ధం చేయాలని వారు తీర్మానించారు.

రౌండ్ టేబుల్ సమావేశంలోమాట్లాడుతున్న రామచంద్రయ్య, వేదికపై రాధాకృష్ణ, జి.రామకృష్ణ, పోతుల శేఖర్ తదితరులు

రాష్ట్ర హాకీ పోటీల లోగోను ఆవిష్కరిస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

హాకీపోటీల లోగోను ఆవిష్కరణ

క్రీడాకారులు ధ్యాన్‌చంద్‌ను గుర్తుంచుకోవాలి : డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

హాకీ అనగానే మనకు ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు గుర్తుపెట్టుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. 13వ రాష్ట్రస్థాయి హాకీ సబ్ జూనియర్ పోటీల లోగోను ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ బి.శంకర్ శర్మ ఆవిష్కరించారు. గురువారం కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ అవుట్ డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన లోగో ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. హాకీ అనగానే ధ్యాన్ చందును గుర్తుపెట్టుకోవాల్సి వస్తుందన్నారు. రాత్రిపూట చంద్రుని వెన్నెలలో ఆడుతున్నందువలన ఆయనకు ధ్యాన్‌చందని పేరు వచ్చిందన్నారు. మనదేశంలో హాకీ క్రీడలో ఒలంపిక్స్‌లో ఎన్నో పతకాలు వచ్చాయని గుర్తు చేశారు. హాకీ కర్నూలు ప్రధాన కార్యదర్శి దాసరి సుధీర్ మాట్లాడుతూ ఈనెల పది నుంచి 12 వరకు స్టేడియంలో 13వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల విజయవంతానికి సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు టి. గంగాధర్, డి.ప్రవీణ్, జగదీష్‌తో పాటు సబ్ జూనియర్ హాకీ ప్లేయర్స్ పాల్గొన్నారు.

ఆదమరిస్తే ప్రాణాలు పోవాల్సిందే.!

ప్రజాశక్తి-సి బెళగల్



మండలంలోని చింతమాను పల్లె - తిమ్మందొడ్డి బెళగల్ - చింతమాను పల్లి గ్రామాలకు వెళ్లే దారిలో కల్వర్థులు శిథిలావస్తకు చేరి రంధ్రాలు ఏర్పడి ప్రమాదకరంగా దర్శనమిస్తుంది. ఆదమరిస్తే ప్రాణాలు పోవాల్సిందేనని అధికారులు తెలిసి కూడా పట్టించుకోకుండా ఉండటం శోచనీయంగా ఉంది. ఇక్కడే వాహనదారులు ఈ రంధ్రాలను చూసి వెళ్ళేటప్పుడు భయం భయంగా దాటాల్సి వస్తుంది. పలుమార్లు ఆ రంధ్రాలలో ఇరుక్కొని ప్రమాదాలనుండి తప్పించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రాణ నష్టం లాంటివి జరగకుండా ముందే తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని పలువురు యంత్రాంగాన్ని కోరుతున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

15వ ఆర్థిక సంఘం

నిధులను జాగ్రత్తగా వాడుకోవాలి

- ఎంపిడిఒ సోనీబాయి, ఎంపిపి నసురుద్దీన్

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామ పంచాయతీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులను జాగ్రత్తగా వాడుకోవాలని ఎంపిడిఒ సోనీ బాయి, ఎంపిపి నసురుద్దీన్ తెలిపారు. గురువారం గోనెగండ్ల ఎంపిడిఒ కార్యాలయం సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపిపి నసురుద్దీన్ అధ్యక్షత వహించారు. అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 15వ ఆర్థిక సంఘం నిధులను జాగ్రత్తగా వాడుకోవాలని తెలిపారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా మండలంలోని గ్రామాల్లో తాగునీటిని అనవసరంగా వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో జల జీవన్ మిషన్ పనులను వేగవంతం చేయాలని, ఆలోపు తాగునీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి శ్రీనివాసరెడ్డికి సూచించారు. ఇఒఆర్‌డి నాగేష్, ఎఒ బాబు భాస్కర్, హౌసింగ్ డిఇ ప్రసాద్, ఎఒ హేమలత, వైస్ ఎంపిపి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

తక్కువ ధరకే గోధుమ పిండి అమ్మకాలు

మార్కెట్ యార్డు కార్యదర్శికి భారత్ గోధుమ పిండి అందజేస్తున్న కెడిసిఎంఎస్ మేనేజర్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ధరల భారం నుంచి వినియోగదారులకు కాస్త ఊరట లభించనుంది. సబ్సిడీ ధరతో 'భారత్ ఆటా' బ్రాండ్ కింద గోధుమ పిండి అమ్మకాల కేంద్రాలు కిటకటలాడుతున్నా యి. పెరుగుతున్న ధరలను కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తక్కువ ధరకే ప్రతి కుటుంబానికీ సన్న బియ్యం (భారత్ రైస్), గోధుమ పిండిని అందిస్తోందని కెడిసిఎంఎస్ మేనేజర్ ప్రకాష్ రెడ్డి, శిరీష తెలిపారు. గురువారం మార్కెట్ యార్డు కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిని కలిసి స్టాక్ పాయింట్ కోసం గోదామును కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాఫెడ్ ద్వారా నేరుగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సన్న బియ్యాన్ని భారత్ రైస్ పేరుతో కిలో రూ.29, గోధుమ పిండి కిలో రూ.27లకు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కాలనీలోనూ తమ వాహనాలు ద్వారా పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ అవకాశాన్నిప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలుగు ప్రొఫెషనల్ వింగ్ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గం తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా కురువ దుర్గాప్రసాద్, అధ్యక్షులుగా ఎల్.విశ్వనాథ్ గౌడ్ నియమితులయ్యారు. గురువారం టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయకుడు ఆధ్వర్యంలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు నియామకాలు జరిగినట్లు వెల్లడించారు. ఇచ్చిన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వహించి పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలని కోరారు. టిడిపి కర్నూలు పార్లమెంట్ కార్యదర్శి కె.బుద్ధారెడ్డి, టిడిపి బీసీ కురువ రాష్ట్ర డైరెక్టర్ చాగి మల్లికార్జున రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు దొడ్డనకేరి వీరేంద్ర, ఐ టిడిపి సభ్యులు మహేంద్ర, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, శశిధర్, సాగర్, మహేంద్ర, సర్వేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు ఇస్తున్న మీనాక్షి నాయుడు

'బత్తిని' వైపే చంద్రబాబు చూపు..?

- కర్నూలు ఎంపీ సీటు దక్కే అవకాశం

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఊపందుకున్నాయి. ఈ నెలలోనే ఎన్నికల కోడ్ వెలవడే సూచనలు కనిపిస్తున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను రూపొందించి విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే అభ్యర్థుల వేటలో రాజకీయ పార్టీలు నిమగ్నమవుతున్నాయి.

బత్తిని లక్ష్మీనారాయణ

ఎన్నికలు ఎప్పుడు జరిగినా 'సిద్ధం' టంటూ వైసిపి ఇప్పటికే ఆరు జాబితాల్లో ఆయా నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలను, ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థిగా కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య పేరును ప్రకటించింది. టిడిపి ఎంపీ అభ్యర్థిగా బత్తిని లక్ష్మీనారాయణను ఖరారు చేయవచ్చని చరచ్చ నడుస్తోంది.

మద్దతు కూడగట్టుకుంటున్న బత్తిని లక్ష్మీనారాయణ

ఆదోనిలో బత్తిని లక్ష్మీనారాయణ స్థిరపడి ఉన్నారు. వ్యాపారవేత్తగా, కుల సంఘం నాయకులుగా ఆయన ప్రజలకు అందుబాటులో ఉన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయన సామాజిక వర్గమైన కురువలు భారీ ఎత్తున ఉన్నారని చెబుతున్నారు. ఆదోని 44 వేలు, ఆలూరులో 55 వేలు, పత్తికొండలో 65 వేలు, ఎమ్మిగనూరులో 38 వేలు, మంత్రాలయంలో 42 వేలు, కర్నూలులో 70 వేలు, కోడుమూరులో 35 వేల ఓటర్లు ఉన్నట్లు వివరిస్తున్నారు. వారితోపాటు బీసీలోనే వాల్మీకి, యాదవ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులతో ఇప్పటికే చర్చలు జరిపినట్లు తెలిసింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిలైన మీనాక్షి నాయుడు, బివి.జయనాగేశ్వర రెడ్డి, తిక్కారెడ్డి, కెఇ.శ్యాంబాబు, టిజి.భరత్‌ను సంప్రదించి మద్దతు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారని, ఇప్పటికే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఆయన కుమారులైన బత్తిని కుబేర్‌నాథ్‌కు వ్యాపారవేత్తగా ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం నియోజకవరాల్లో రైతులతో మంచి సంబంధాలు ఉన్నట్లు సమాచారం. మరో కుమారుడు సురేంద్ర బాబు డాక్టర్‌గా కర్నూలులో సేవలందిస్తున్నారు. తనకు టికెట్ కేటాయిస్తే తప్పక విజయం సాధిస్తామని బత్తిని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

బాబు ఆశీస్సులు మాకే

పార్లమెంట్ నియోజకవర్గంలో కురువలు అధికంగా ఉన్నారని, తమకు ఎంపీ టికెట్ ఇస్తే గెలిచి తీరుతామని బాబు దృష్టికి తీసుకెళ్లామని బత్తిని లక్ష్మీనారాయణ చెబుతున్నారు. అభ్యర్థిత్వాన్ని కూడా పరిశీలించాలని ఇటీవల దరఖాస్తు చేసుకున్నామన్నారు. ఆర్థిక పరిస్థితి, సామాజిక పరమైన అంశాలను బాబు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారని బత్తిని గ్రూపు నాయకులు చెబుతున్నారు. ఎలాగైనా తమకే టికెట్ వస్తుందని, గెలుపు కోసం సహకరించాలని పలువురు కోరుతున్నట్లు చెబుతున్నారు. బత్తిని లక్ష్మీనారాయణకు ఎంపీ టికెట్ కేటాయించడం తరువాయి అని, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తమకే మద్దతుగా ఉన్నారని ఆశాభావంతో ఉన్నారు. బత్తినికి టికెట్ కేటాయించాలని టిడిపి శ్రేణులు కోరుతున్నారు.

సీటు రాలేదని...

- సహనం కోల్పోతున్న గుమ్మనూరు సోదరులు
- విరుపాక్షికి మద్దతు తెలిపిన నాయకులకు బెదిరింపులు

ప్రజాశక్తి - ఆలూరు

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు వైసిపి అధిష్టానం ఆలూరు సీటు కేటాయించకపోవడంతో గుమ్మనూరు సోదరులు సహనం కోల్పోతున్నారు. వైసిపి ఇన్‌ఛార్జీ విరుపాక్షికి మద్దతు తెలిపిన నాయకులపై బెదిరింపులకు పాల్పడడం జిల్లాలో సంచలనంగా మారింది. ఇప్పటికే గుమ్మనూరు సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ విరుపాక్షికి మద్దతు తెలిపిన నాయకులను బెదిరించిన సంఘటనలు వెలుగు చూశాయి. అవి మరువక ముందే సాక్షాత్తు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ వైసిపి ఆలూరు మండల కో కన్వీనర్ వీరేష్‌ను దూషించిన ఆడియో లీక్ మరోసారి కలకలం రేపింది. 'ఏరా వీరేష్.. అత్యుత్సాహం చూపిస్తున్నావు. నీకు బ్రేకులు వేయాల్సి వస్తుంది' అని బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన ఆడియో లీక్ అన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైంది. ఇలాంటి సంఘటనలు రోజురోజుకు పునరావృతం కావడంతో విరుపాక్షికి మద్దతు తెలుపుతున్న నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చిప్పగిరి మండలంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ వైసిపి సర్పంచులను బెదిరించారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి ఆస్పరి జడ్‌పిటిసి దొరబాబు, నాయకులు గుడిసె మహానంది, దుమ్ము నరసింహులును బెదిరించారు. ఈ సంఘటనలన్నీ వైసిపి అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. తనకు ప్రాణహాని ఉందంటూ జడ్‌పిటిసి సభ్యులు దొరబాబు శుక్రవారం ఎస్పీ కృష్ణకాంత్‌ను కలిసి వినతిపత్రం అందించనున్నట్లు తెలిసింది. వైసిపి అధిష్టానం బెదిరింపుల పర్వాని ఎలా అడ్డుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

మంత్రి గుమ్మనూరు

మండల కో కన్వీనర్ వీరేష్

తాగునీటి ట్యాంకుకు భూమి పూజ

ప్రజాశక్తి - దేవనకొండ

భూమి పూజ చేస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో తాగునీటి ట్యాంకు నిర్మాణం కోసం సర్పంచి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలోని కొత్త ఎస్సీ కాలనీ, రామమ్మ పేట, ఎల్లమ్మ పేటకు ఎన్నో దశబ్దాల నుంచి తాగునీటి సమస్య ఉందని తెలిపారు. జల జీవన్ మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రూ.40 లక్షల నిధులతో రెండు బోర్లు వేయించినట్లు చెప్పారు. వైసిపి కోశాధికారి మధుసూదన్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు శ్రీను, మాజీ ఎంపిటిసి సభ్యులు ఈరన్న, రాఘవేంద్ర, వైసిపి నాయకులు గడ్డం నాగరాజు, సగరం అధ్యక్షులు రామానాయుడు, నరసింహులు, ఏసేపు, లింగన్న, చాకలి తిమ్మప్ప, కుమ్మరి మోహన్, చంటి, నాగన్న, సాల్మన్, వైసిపి యువ నాయకులు పులి నరేష్ పాల్గొన్నారు.

అలిగేరి వద్ద అర్ధరాత్రి హల్ చల్

- భయాందోళనలకు గురయిన వాహన చోదకులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్/ఆస్పరి

ఆస్పరి మండలం అలిగేరి గ్రామ ప్రధాన రహదారిపై మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా రాళ్లు పెట్టి వాహన చోదకులను భయాందోళనకు గురి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారిలో అలిగేరి వద్ద రోడ్డుపై రాళ్లు ఉంచి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వాహన చోదకులను భయాందోళనకు గురి చేశారు. వాహన చోదకులు ఈ పరిస్థితిని గమనించి రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్లను ఎక్కించి భయాందోళనలతో పరుగు బాట పెట్టారు. రోడ్డుకు రాళ్లు అడ్డంగా ఉంచిన ప్రవేశానికి చేరుకున్న వాహనాలపై గుర్తుతెలియని వ్యక్తులు కట్టెలతో దాడి చేసేందుకు ప్రయత్నించారు. అలిగేరి ఫ్యాక్షన్ గ్రామం కావడం వల్ల ఇలాంటి సంఘటన చోటు చేసుకుందో లేక దొంగలు ఇలాంటి సంఘటన పాల్పడ్డారో అర్థం కావడం లేదు. తమ కారులో ప్రయాణిస్తున్న కొంతమంది వాహన చోదకులు ఈ సంఘనను కెమెరాలో బంధించారు. ఈ విషయంపై ఆస్పరి సిఐ హనుమంతప్పను వివరణ కోరగా స్పందించ లేదు.

రోడ్డుకు అడ్డంగా పెట్టిన రాళ్లు

ఉరుకుంద డిప్యూటీ కమిషనర్‌గా వెంకటేష్

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం డిప్యూటీ కమిషనర్‌గా హెచ్‌జి.వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. గురువారం దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శ్రీశైలంలో అసిస్టెంట్ కమిషనర్ హోదాలో పని చేస్తున్న హెచ్‌జి.వెంకటేష్‌కు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉరుకుంద డిప్యూటీ కమిషనర్‌గా నియమించారు. ఇక్కడ పని చేస్తున్న సహా కమిషనర్ వాణికి ఉద్యోగోన్న కల్పిస్తూ కాణిపాకానికి బదిలీ చేశారు. మొదట డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ మాట్లాడుతూ... మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, ఉరుకుంద ట్రస్టు బోర్డు ఛైర్మన్ నాగరాజు గౌడ్ సహకారంతో దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అందరి సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సూపరింటెండెంట్లు మల్లికార్జున, వెంకటేష్, రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్లు కుమార్, వీరేష్ పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ప్రజాశక్తి - నందవరం

కర్ణాటక నుంచి అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని నందవరం పోలీసులు బ్రిడ్జి దగ్గర పట్టుకున్నారు. ఎస్ఐ తిమ్మయ్య వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం తలమారి కనకవీడు గ్రామానికి చెందిన మాల నరసన్న కుమారుడు మాల గిడ్డయ్య నాగలదిన్నె బ్రిడ్జిపై నుంచి మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అనుమానాస్పదంగా నడుచుకుంటూ వస్తున్న మాల గిడ్డయ్యను పట్టుకొని చూడగా, సంచిలో 480 ఒరిజినల్ టెట్రా ప్యాకెట్లు ఉన్నాయి. వెంటనే వ్యక్తిని, మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం తరలింపునకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఎమ్మెల్యే చొరవతో బోర్లు - వైసిపి నాయకులు భీమిరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి చొరవతో మండలంలోని గ్రామాల్లో బోర్లు వేయించినట్లు వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వేసిన బోరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా నియోజకవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మండలంలోని మంత్రాలయం, వి.తిమ్మాపురం, మాలపల్లి గ్రామాల్లో బోరు పాయింట్లు గుర్తించి బోర్లు వేయడంతో నీరు పుష్కలంగా వచ్చిందని, ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజలు చేశారని చెప్పారు. త్వరలోనే నీటి సరఫరాకు సర్పంచులు తెల్లబండ్ల భీమయ్య, వీరారెడ్డి, సీతారామిరెడ్డి, అడ్వకేట్ గురురాజారావు స్వామి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

బోరును పరిశీలిస్తున్న నాయకులు

10న నవోదయ ప్రవేశ పరీక్ష

- ప్రిన్సిపల్ పద్మావతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

ఈనెల 10న నవోదయ 9, 11వ తరగతి లేటరల్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నటుల కు ఏర్పాట్లు పూర్తి బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడారు. 2024-25 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతిలో లేటరల్ ప్రవేశ పరీక్ష కోసం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 7 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్/సెంటర్ లెవెల్ అబ్జర్వర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించినట్లు చెప్పారు. 9వ తరగతికి ఈనెల 10న ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. మాచాని సోమప్ప జిల్లా పరిషత్ హై స్కూల్ (గర్ల్స్), పోస్టాఫీస్ పక్కన, గవర్నమెంట్ హైస్కూల్ (బాయ్స్), ఎపి రెసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్), బనవాసి ఫారంలో పరీక్ష ఉంటుందని చెప్పారు. 11వ తరగతికి ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎమ్మిగనూరులోని మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ హై స్కూల్, బనవాసి జవహర్ నవోదయ విద్యాలయ, శ్రీనీలకంఠేశ్వర స్వామి (ఎస్ఎన్ఎస్) జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పరీక్ష ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు https://navodaya.gov.in/ లేదా www.nvsadmission-classnine.in వెబ్ సైట్స్ ద్వారా అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం 085212-29454, 8074952380, 9985738899 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పది గడ్డివాములు దగ్ధం

- రూ.20 లక్షల ఆస్తి నష్టం
- మంటలను అదుపులోకి తెచ్చిన అగ్నిమాపక సిబ్బంది
- పశుగ్రాసం అందించి ఆదుకోవాలని రైతుల మొర

ప్రజాశక్తి - హోళగుంద

మండలంలోని హెబ్బటం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో ప్రమాదవశాత్తు 10 గడ్డివాములు అగ్ని ఆహుతికి బూడిదయ్యాయి. రూ.20 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది. ఆదోని, ఆలూరు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ముందుగా హరిజన ఈరన్న గడ్డివామికి నిప్పంటుకుంది. తర్వాత చింతల దుర్గయ్య మూడు గడ్డివాములకు, కామవరం శేషయ్య ఒక గడ్డివామికి, హరిజన హనుమంతు ఒక గడ్డివామికి, హరిజన హుస్సేన్‌కు చెందిన ఒక గడ్డివామికి, హరిజన ఉలగప్ప ఒక గడ్డివామికి, హరిజన నాగేష్‌కు చెందిన ఒక గడ్డివామికి ఇలా ఒకదానికొకటి నిప్పు అంటుకోవడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న హోళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు బాధితులు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో కర్ణాటక రాష్ట్రాల నుంచి వరిగడ్డిని కొని తెచ్చుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల పశు గ్రాసం మొత్తం అగ్నికి ఆహుతి అయిందని, పశువులను ఎలా కాపాడుకోవాలో అర్థం కావడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ప్రశుగాసం అందించాలని, ఆర్థిక సహాయం అందజేయాలని కోరుతున్నారు. నష్టం నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని విఆర్ఒ లక్ష్మీనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

గడ్డివాము బాధితులను ఆదుకోవాలని కలెక్టర్ సృజనకు వినతి

గడ్డివాము బాధితులను ఆదుకోవాలని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ బి.విరుపాక్షి కర్నూలు నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ జి.సృజనను కలిసి వినతి పత్రం అందజేశారు.

మంటలను ఆర్పేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వాల్మీకి న్యాయ పాదయాత్రను విజయవంతం

- వాల్మీకి న్యాయ పాదయాత్ర కన్వీనర్ వాల్మీకి పరమేష్

ప్రజాశక్తి - ఆదోని

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆదోని మండలం పెద్దతుంబళం నుంచి ఆదోని వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతమైందని వాల్మీకి న్యాయ పాదయాత్ర కన్వీనర్ వాల్మీకి పరమేష్ తెలిపారు. గురువారం ఆదోని చేరుకున్న పాదయాత్రకు వాల్మీకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకీలను ఎస్టీల జాబితాలో చేరుస్తామని ఎన్నికల సమయంలో హామీఇచ్చి, అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని విమర్శించారు. వాల్మీకుల ఎస్టీ సాధన కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌లోపు అమలులోకి తీసుకు రావాలని కోరారు. రానున్న రోజుల్లో వాల్మీకులకు రావాల్సిన వాటా, కోటాల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. కో కన్వీనర్లు ఉషా రాజు, చిరుతపల్లి ఈరన్న, ఆరేకల్ రాజేష్ మద్దతు తెలిపారు. మాజీ ఎంపిపి పంపాపతి, సూరప రాజు, కేశవ రెడ్డి, నరస రెడ్డి, తిక్కయ్య, పెద్దతుంబళం ఎంపిటిసి సభ్యుడు నూర్ అహ్మద్, బజారప్ప, ముఖ్య అతిథిగా పార్థ సారథి, టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న వాల్మీకులు

గంజాయి మొక్కలు పట్టివేత

ప్రజాశక్తి - హాలహర్వి

గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపింది. మండలంలోని శ్రీధర్ హాల్‌లోని వీరాంజనేయులు అనే రైతు తన పొలంలోని మిరప పంటలో గంజాయి మొక్కలు నాటారు. గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్నారు. ఎస్ఐ నరేంద్ర, డిటి లక్ష్మితో కూడిన బృందం బుధవారం గుర్తించింది. పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి నిందితులపై ఎన్‌టిపిఎస్ చట్టం కింద కేసు నమో చేశారు. రిమాండ్‌కు విధించారు.

విచారణ చేపడుతున్న డీఎస్పీ సీతారామయ్య

భూ వివాదంపై డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సౌలహళ్లి గ్రామంలో ఏర్పడిన భూ వివాదంలో ఎస్సీ కేసు నమోదు కావడంపై డీఎస్పీ సీతారామయ్య విచారణ చేపట్టారు. గురువారం ఆయన ఎస్ఐ కిరణ్ బాబుతో కలిసి మాధవరం పోలీసు స్టేషన్ పరిధిలో గల సౌలహళ్లి గ్రామానికి చేరుకున్నారు. ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 19/బి1ఎలో ఉన్న 2.89 ఎకరాల భూమి వివాదం విషయంలో నమోదయిన ఎస్సీ కేసులో భాగంగా ఫిర్యాది హరిజన మహాలక్ష్మితో పాటు సాక్ష్యులను విచారించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - హాలహర్వి

మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ బి.బ్యూలా పరిశీలించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గురువారం మండలంలోని హాలహర్వి, అర్ధగేరి బేవినహాల్, సాగిబండ పాఠశాలల పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తహశీల్దార్ బ్యూలా తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యుత్, ఫర్నీచర్, నీటివసతి, మూత్రశాలలు, వృద్ధులు, వికలాంగుల కోసం ర్యాంపులను పరిశీలించారు. విఆర్ఒ లింగప్ప పాల్గొన్నారు.

మీనాక్షికి సీటు రావాలని...

టిడిపి నాయకుల ప్రార్థనలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని ఎమ్మెల్యే సీటు ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడుకు రావాలని తమిళనాడు, నాగపట్నం, వేలంగిని మాత, మేరీ మాత, ఏసుప్రభు దర్శించుకొన్ని ప్రార్థనలు చేసినట్లు టిడిపి నాయకులు తెలిపారు. గురువారం టిడిపి 5వ వార్డు ఇన్‌ఛార్జీ అమర్ ప్రకాష్, టిడిపి నాయకులు నారాయణ, మొలగవల్లి సర్పంచి సోదరుడు జగదీష్ ప్రసాద్ మాట్లాడారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఎంపీ సీటు బత్తిన లక్ష్మణ్ నారాయణకు రావాలని ఆకాంక్షించారు.

IN THE COURT OF THE HON'BLE II-ADDL. DISTRICT JUDGE: KURNOOL AT ADONI.
A.S.No.48/2023

Between:
Khaja Banu. ...Appellant.
-V/s-
Smt. Shareefa Bee & 6 others. ...Respondents.

APPEAL NOTICE TO RESPONDENT No.2 & 5

To
R2-Noorulla Sab, S/o. Late Hazrath Sab,
R5-Pedda Khader Basha, S/o.Late Hazrath Sab,
No.2 and 5 are residents of House No.5/62,
Nizamuddin Colony, ADONI.

Whereas the above named Appellant filed the above Appeal against the Decree and Judgment of the Lower Court in O.S.No.374/2016 on the file of the Principal Junior Civil Judge Court, Adoni. As per Hon'ble Court Order you are hereby Appeal Notice both of you are hereby attend before this Hon'ble Court on 05.03.2024 at 10.30 A.M. either in person or through an Advocate to file any objection. If you fail to appear the case will be heard and decided ex-parte.

// BY ORDER OF THE COURT//
M.MD.ISMAIL,
ADVOCATE FOR APPELLANT,
ADONI.

BEFORE THE HON'BLE COMMERCIAL COURT AT EGMORE :: CHENNAI
COS No. 1770 of 2022

ITC Limited,
Education and Stationery Production Business,
ITC Centre, 5th Floor, No. 760, Anna Salai,
Chennai 600 002
Rep. by its Management Accountant,
Mr. Hardik Patel. **...Plaintiff**
Vs
Mr. B. Naga Suresh, S/o Mr. Ramasubbaiah,
Proprietor, M/s Sri Sri Subramanyeswara Swamy Agencies, No.35/277 Kummari Street,
Old Town, Kurnool 518 00,
Andhra Pradesh. **...Defendant**

NOTICE

Mr. B. Naga Suresh, S/o Mr. Ramasubbaiah,
Proprietor, M/s Sri Sri Subramanyeswara Swamy Agencies, No.35/277 Kummari Street,
Old Town, Kurnool 518 00, Andhra Pradesh.
Sir,
Sub: COS No. 1770 of 2022 – M/s ITC Ltd. Vs. Mr. B. Naga Suresh – Hon'ble Commercial Court at Egmore, Chennai.

Kindly take notice that the above suit filed by my client M/s. ITC Ltd., against you for recovery of money came up before the Hon'ble Commercial Court at Egmore, Chennai and the Hon'ble Commercial Court at Egmore, Chennai was pleased to order notice to you returnable by 21.02.2024. Hence, kindly appear before the Hon'ble Commercial Court at Egmore, Chennai on 21.02.2024 at 10:30 am either in person or through a pleader failing which please note that the matter will be heard and disposed of in your absence.

S. ARUN PRASAD
COUNSEL FOR PLAINTIFF
NO. 271, NEW ADDITIONAL LAW CHAMBERS,
HIGH COURT, CHENNAI 600 104

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ఆశాల అరెస్టులు, నిర్బంధాలు

అప్రజాస్వామికం

- సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాలలో ధర్నా, రాస్తారోకో

రాస్తారోకో నిర్వహిస్తున్న సిఐటియు నేతలు, ఆశా వర్కర్లు

ప్రజాశక్తి నంద్యాల కలెక్టరేట్

సమస్యలు పరిష్కరించమంటే అరెస్టు చేసి నిర్బంధిస్తారా... ఇదీ మీకు తగునా సిఎం జగన్ మోహన్ రెడ్డి.. ఇదీ న్యాయమా అంటూ ఆశా వర్కర్లు సిఎం జగన్ మోహన్ రెడ్డి పైన ధ్వజమెత్తారు. పనికి తగ్గ వేతనం ఇవ్వవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్లకు వేతనంతో కూడిన మెటర్నటి సెలవులు ఇవ్వాలని కోరుతూ ఆశా వర్కర్లు బుధవారం చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంకు ఆశాలు వెళ్లకుండా పోలీసులు నంద్యాల జిల్లా కేంద్రంలో ఎక్కడికక్కడ అడ్డుకొని అరెస్టులు చేశారు. దాదాపు వంద మంది ఆశాలను పోలీసులు అదుపులోకి తీసుకోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్భందించారు. రాత్రి 11:30గంటలకు వెళుతున్న ఆశాల నందరిని విడతల వారిగా అరెస్టు చేశారు. 12 గంటల తరువాత ఆశలను పట్టణంలోని రాజారెడ్డి ఫంక్షన్ హాలకు తీసుకెళ్లి రాత్రంతా అక్కడే ఉంచారు. ఉదయం 11 గంటలకు వారిని సొంత పూచికత్తుపైన వదిలిపెట్టారు.

ఆశా వర్కర్లు రాస్తా రోకో.. స్తంభించిన ట్రాఫిక్...

ఆశావర్కర్ల నిర్భంధానికి నిరసనగా మున్సిపల్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ స్థంభించి పోయింది. పని భారం తగ్గించాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, సిరివెళ్లలో ఆశా వర్కర్ల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని, ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున నినాదలు చేశారు. రూ.లక్షల జీతం తీసుకునే ఉద్యగులు చేయలేని పనులు కూడా చేస్తున్నామని, గర్భవంతులు డెలివరీ సమయంలో ఎప్పుడు పడితే అప్పుడు వారిని ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సిన సమయాల్లో తమ కుటుంబాలను వదిలి వెళ్లాల్సి వస్తుందని ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, మాధవి ఆవేదన వ్యక్తం చేవారు. యాప్‌ల పేరుతో పని భారం విపరీతంగా పెంచారన్నారు. మాకు సంబంధం లేని పనులను చేయిస్తున్న ప్రభుత్వం మాకు పనికి తగ్గ వేతనం ఇవ్వమంటే ఇవ్వడం లేదన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం మాట్లాడుతూ ఆశా వర్కర్లను 7వ తేదీ నుండే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కొంతమందిని అక్కడే కూర్చోబెట్టుకోవడం, విజయవాడకు వెళుతున్న మరి కొంతమందిని అక్రమంగా అరెస్టు చేసి నిర్బందించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆశా వర్కర్లు వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు అయిన ఆశా వర్కర్ల ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యూటీ ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి.బాల వెంకట్,

నిరసన నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి కెఎండి.గౌస్, కోశాధికారి వెంకట లింగం తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మాధవి , షమీమ్, వరాలమ్మ, మంగమ్మ సులోచన, సుజాతా తో పాటు జిల్లా వ్యాప్తంగా అరెస్టు అయిన ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ సురేష్ బాబును తక్షణమే సస్పెండ్ చేయాలి..

ఆశ వర్కర్ల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సిరివెళ్ల ఎస్ఐ సురేష్ బాబును తక్షణమే సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. యేసురత్నం ఎ. నాగరాజు, జిల్లా సహా కార్యదర్శి వి.బాల వెంకట్ లు డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాత్రి చలో విజయవాడకు వెళుతున్న ఆశా వర్కర్లను శిరివెళ్ల మండల కేంద్రంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి మహిళలని కూడా చూడకుండా సిరివెళ్ల ఎస్ఐ సురేష్ బాబు నోటికి వచ్చినట్లు తిడుతూ అన్ పార్లమెంట్ పదాలు వాడుతూ దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐ తీరును ఖండించారు. తక్షణమే అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చిన మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ప్రభుత్వం చెబుతూ ఉంటే క్షేత్రస్థాయిలో మాత్రం కొంతమంది పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ పోలీస్ వ్యవస్థకే మచ్చ తీస్తున్నారాన్నారు. సిరివెళ్ల మండల కేంద్రంలో ఆశ వర్కర్లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లిన ఎస్ఐ మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించడాన్ని వారు తప్పుబట్టారు. అలాంటి వ్యక్తి పోలీస్ డిపార్ట్‌ంట్‌లో పనికి రాడని తక్షణమే అతన్ని పోలీస్ వృత్తినుండి తొలగించాలని, ఉన్నతాదికారులకు విజ్ఞప్తి చేశారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎస్‌పిని కోరారు.

నిర్బంధాలు సిగ్గుచేటు ...

నందికొట్కూరు టౌన్: ఆశ వర్కర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించమంటే ఎక్కడికి అక్కడ ఆశ వర్కర్లను ప్రభుత్వం అరెస్టులు చేయడం నిర్బంధించడం నిర్బంధించడం సిగ్గుచేటు అని జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా ఆశ వర్కర్లను అరెస్ట్‌లు చేయడాన్ని నిరసిస్తూ పట్టణంలోని సిఐటియు కార్యాల యం నుండి పటేల్ సెంటర్కు చేరుకొని రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహిఒచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి మాట్లాడారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంలో ఎక్కడికి అక్కడ ఆశా వర్కర్లను అరెస్టులు చేయడం సిగ్గుచేటని అన్నారు. సిరివెళ్ల మండలంలో ఆశా వర్కర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్ఐను తక్షణమే సస్పెండ్ చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహా కార్యదర్శి ఎం కర్ణ, ఆశా వర్కర్లు యూనియన్ నాయకులు నజురునిస్సా, కృష్ణవేణి. నాగసాములమ్మ, మంజుల ఉమాభారతి, శ్యామలమ్మ, అనసూయ, రమణమ్మ తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు

నందికొట్కూరు టౌన్: నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు, ఆశా వర్కర్లు

16న గ్రామీణ బంద్

- జయప్రదం చేయండి : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - నంద్యాల

ఈనెల16వ తేదీన నిర్వహించే గ్రామీణ బంద్‌లో జిల్లాలోని రైతులు కార్మికులు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె . ప్రభాకర్ రెడ్డి కోరారు. గురువారం నంద్యాలలోని టి.నరసింహయ్య భవన్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ సమావేశం టి.రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న రైతులు, కూలీలు, కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లు తున్నదని, సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు ఐక్యంగా కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన జరుగు గ్రామీణ బంద్‌లో జిల్లా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తానని, రైతుల ఆత్మహత్యలు అరికట్టుతానని చెప్పి అధికారంలోకి వచ్చాక కార్మిక, కర్షకులకు ద్రోహం చేశాడన్నారు. ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లపై ఉన్న ప్రేమ దేశానికి తిండిబెట్టే అన్నదాతలపై లేదని, కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కేటాయింపుల్లో కోత విధించాడని, రైతాంగ ఉద్యమం సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీ మరిచిపోయాడని, మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయడం లేదని, ప్రకృతి, వాతావరణ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునే విధంగా సమగ్రమైన పంటల బీమా అమలు చేయకుండా, కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ఆస్తులు పెంచేందుకు ఉపయో గపడుతున్నాడన్నారు. వ్యవసాయం మోటార్ల వద్ద బలవం తంగా విద్యుత్ మీటర్లు బిగించేలా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులపై ఒత్తిడి తీసుకు వస్తున్నారన్నారు. రైతులకు నష్టదాయకమైన నల్ల చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమించాలని, కార్మిక హక్కులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు రైతులు కార్మికులు కలిసి పోరాడాలని పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో కార్మిక, కర్షకులకు నష్టం కలిగించే, దేశంలో మతోన్మాద విధానాలను అమలు చేసే మతోన్మాద కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకై సమిష్టిగా ఉద్యమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు, ఉపాధ్యక్షులు బి రామేశ్వర రావు, సుబ్బారాయుడు, సురేష్, వెంకటేశ్వరరావుతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రసాయనిక ఎరువుల తగ్గించి ఉత్పాదకతను పెంచుకోవాలి

నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

రైతులు రసాయనికి ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, ఉత్పాదకత పెంచుకొని, పత్తి సాగు లాభసాటిగా మార్చుకోవాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని యాగంటి పల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో సీనియర్ సైంటిస్ట్, యూనిట్ హెడ్ జి. ధనలక్ష్మి అధ్యక్షతన వర్షధార ప్రత్తిలో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగుపై రైతు సదస్సు నిర్వహించారు. ప్రత్తి దిగుబడులపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్రీయ ప్రత్తి పరిశోధన స్థానం, నాగపూర్ వారి ఆధ్వర్యంలో ఇదివరకే రైతుల పొలల్లో స్వల్ప కాలిక రకమైన రాసి స్విఫ్ట్ ప్రత్తి విత్తనాలు సాలుకు మధ్య దూరం 90 సే. మీ. మొక్కకు మొక్కకు మధ్య దూరం 15 సే. మీ.గా ఎకరాకు 5 ప్యాకెట్ల చొప్పున నందికొట్కూరు డివిజన్ లో 50 ఎకరాల్లో ప్రదర్శన క్షేత్రాలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయన పురుగు మందుల వినియోగం తగ్గించి, ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. ఆధునాతన సాంకేతిక పద్ధతులు వినియోగించి ఖర్చులు తగ్గించుకోవాలని ఎప్పటికప్పుడు నూతన వ్యవసాయ పద్ధతి వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. కషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మి మాట్లాడుతూ పత్తి సాగును లాభ సాటిగా మార్చుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో అధిక సాంద్ర పద్దతే అధిక లాభాలు ఇస్తుందని తెలిపారు. యంత్రాల ద్వారా పత్తి తీయ డానికి కూలీల కొరత అధిగమించవచ్చున్నారు. భూమి కర్బన శాతం పెంచు కోవాలని తదితర సూచనలు చేశారు. నూతన పద్ధతులను పాటించి అధిక దిగుబడులు పొందుతున్న రైతులను ఉత్తమ రైతు అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ వి. భరత్ కుమార్ రెడ్డి, ఆత్మ పిడి వరలక్ష్మి, డాట్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ సరళమ్మ, నంద్యాల, ఏ డి ఏ లు, ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేతలు, కేవీకే శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి సన్మానిస్తున్న శాస్త్రవేత్తలు

జగనన్న కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కమిషనర్‌కు సిపిఎం ఆధ్వర్యంలో వినతి

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని కొణిదెల రోడ్డులో గల జగనన్న కాలనీలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరరావు కాలనీవాసులతో కలిసి గురువారం రోజు మున్సి పల్ కమిషనర్ కిషోర్‌కు వినపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇల్లు పూర్తి చేసుకొని నివాసం ఉండాలని అధికారులు చెప్పడంతో అప్పులు తీసుకొని ఇల్లు పూర్తి చేసుకొని నివాసం ఉన్న ప్రజలకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. నీటి సమస్య పరిష్కరించాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని అరకొరగా సరఫరా చేయ డంతో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే జగనన్న కాలనీలో నీటి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.పకీర్ సాహెబ్, టీ. గోపాలకృష్ణ, ఎం కర్ణ, కాలనీవాసులు హుస్సేన్ బాష, శంకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, శ్రీనివాసులు, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఓట్ ఫర్ ఒపిఎస్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నంద్యాల

పాత పెన్షన్ అమలు చేసే వరకు పోరాటం ఆపేదే లేదని యుటిఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు పి.వి.ప్రసాద్, జిల్లా సీపీఎస్ కన్వీనర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ఈ సందర్భంగా ఓట్ ఫర్ ఓపిఎస్ పోస్టర్‌ను పలువురు కార్య కర్తలు,నాయకుల మధ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాత పెన్షన్ సాధన కొరకు తాలూకా స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయిలలో పలు సందర్భాలలో ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు వంటి పలు రకాలైన నిరసన కార్యక్రమాలు చేశామని అయినా ప్రభుత్వం ఏమాత్రం స్పందన లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని దీనికి భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పాత పెన్షన్ అమలు కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తామని రాజకీయ పార్టీలు వారు ఎన్నికల మేనిఫెస్టోలో పాత పెన్షన్ అమలు చేస్తామని మాట ప్రకటించకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలో పాత పెన్షన్ ఇస్తాము అన్న పార్టీలకే ఓటు వేస్తామని ఓట్ ఫర్ ఓపిఎస్ నినాదంతో మరిన్ని పోరాటాలకు ఊపిరి పోస్తూ ముందు కెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాం మోహన్, ప్రేమ కాంత్,రమణ,సుజాత,శమీమ్ బాను,అరవింద్,బి రామదాసు,జి వి శిఖా మని,పి గోపాల్, అబ్దుల్ కలాం, వెంకటేశ్వర్లు, శేఖర్,శంకర్, బాలస్వామి,ఖాసీం,పి మధు ,జమాల్ వలి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె హామీలు అమలు చేయాలి

- ఎపి మున్సిపల్ వర్కర్స్

ప్రజాశక్తి - ఆత్మకూర్

మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహ నాయక్, ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు గొడుగు రాజు, తిమ్మయ్యలు అన్నారు. గురువారం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రషీద్‌కు సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కానుక, సమ్మె కాలపు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో 2016 నుంచి పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ కార్మికుల అకౌంట్లో జమ చేయాలన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్, రిస్క్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. కొత్తగా తీసుకున్న కార్మికులకు, అప్కాస్ జీతాలు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు నాగన్న, రాజేంద్ర, జయన్న, సురేష్, రవి, దానమయ్య, రూతమ్మ, జీవరత్నమ్మ, మణెమ్మ, సుగుణమ్మ, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎంప రషీద్ కు వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

డ్యామ్ భద్రతకు ఎటువంటి డోకా లేదు

- జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం

ప్రజాశక్తి-శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం డ్యామ్‌ను జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం గురువారం పరిశీలించింది. డ్యామ్ భద్రత, ప్లంజిపూల్, బకెట్ విభాగం, నీటి నిల్వల వినియోగం, గ్యాలరీ, రోప్‌వే పలు అంశాలపై జల వనరుల శాఖ అధికారులను అడిగి సేఫ్టీ అథారిటీ నిపుణులు తెలుసుకున్నారు. ఢిల్లీ నుండి వచ్చిన ఎన్‌డిఎస్‌ఎ జాతీయ డ్యామ్ సేఫ్టీ అధికారికి సభ్యులు డిజాస్టర్, రెసిడెన్స్ సభ్యులు వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కష్యప్, డిప్యూటీ డైరెక్టర్ అమిత్ మిట్టల్, టెక్నికల్ కన్సల్టెంట్ కమలేష్ జైన్, సిడబ్ల్యుసి డైరెక్టర్ ఆర్.శరవన్నన్, కెఆర్ఎంబి ఎస్ఇ ఆర్‌వి.ప్రకాష్, యుఎస్ విద్యార్థి సైంటిస్ట్ సిఎస్ఎంఆర్ఎస్ ఇంజనీర్లు ఉన్నారు. ఎన్‌డిఎస్‌ఎ, సిడబ్ల్యుసి ప్రధానంగా శ్రీశైలం జలాశయాన్ని కెఆర్ఎంబిలో విలీనం చేసే ప్రక్రియలో భాగంగా జలాశయం నుండి నీటి వాటాలు రెండు తెలుగు రాష్ట్రాలు ఏ మేరకు విద్యుత్ ఉత్పాదనకు నీటిని వినియోగిస్తున్నాయి. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి ఎంతవరకు నీటిని వినియోగించారు. దిగువ నాగార్జునసాగర్‌కు నీటి విడుదలపై సేఫ్టీ బృందం క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఆనకట్టక కుడి వైపున ఉన్న కొండచర్యలు విరిగి పడకుండా ఉండే విధంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని ఇంజనీర్లతో చర్చించారు. గత పరిశీలనలో ఏఏ సూచనలు ఇచ్చి ఉన్నామో వాటిని తప్పకుండా అనుసరించాలని అధికారులకు సూచించారు. జలాశయం గేట్లు గ్యాలరీ, రోప్‌వే, నీటి వాడకంపై అధ్యయనం చేసి క్షుణ్ణంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట డ్యామ్ చీఫ్ ఇంజనీర్ కబీర్‌బాషా, ఎస్ఇ శ్రీరామచంద్ర మూర్తి, ఇఇ మనోహర్ రాజు, డిఇశ్రీరాందాస్ మోహన్, రత్నకుమార్, పద్మాదేవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మనోహర్‌రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీరామదాసు మోహన్, ఎఇలు సుదర్శన్ రెడ్డి, వినోద్, విజయకుమార్, ఎఇలు జయక్రాంత్, తంగరాజు, సామ్యూల్, విజయ్, చిట్టిబాబు వున్నారు.శ్రీశైలం జాతీయ డ్యాం నిపుణుల కమిటీ పరిశీలన అనంతరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ కబీర్‌బాష మాట్లాడుతూ శ్రీశైలం ఆనకట్ట భద్రతకు ఎలాంటి డోకా లేదని, నిర్వాహణ సక్రమంగా సాగుతున్నదని, జాతీయ డ్యాంసేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. డ్యాముపై రూ.1.30 కోట్లతో జరుగుతున్న పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులతో బృందం సమీక్షించిందని పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామన్నారు.

డ్యామ్‌పై పర్యటిస్తున్న జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం

ఎన్‌డిఎస్‌ఏ నిపుణుల కమిటీకి మరమ్మతులపై వినతి

శ్రీశైలం ప్రాజెక్టు డ్యాం వద్ద నీలం సంజీవరెడ్డి సాగర్ ప్రాజెక్ట్‌కు పరిశీలనకు వచ్చిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా అధికార ప్రతినిధి వై. ఆశీర్వాదం కలసి వినతి ఇచ్చి మాట్లాడారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణము 60 సంవత్సరాలు దాటిందని, 2009లో భారీగా వర్షాలు కురవడం వల్ల ఎగువ నుండి వచ్చిన వరద నీరు వలన ఉన్నపలంగా 12 గేట్లు ఎత్తడం వలన డ్యామ్‌కు ముందు భాగంలో భారీ గుంత పడిందని డ్యామ్‌కు ప్రమాదం అయ్యే సూచనలు ఉన్నాయని గతంలో ఒక కమిటీ బృందం నివేదిక ఇచ్చినదని గుర్తుచేసారు. డ్యామ్ వెనుక భాగంలో భారీగా పూడిక చేరి నీటిని కలుషితం చేస్తుందని రానురాను నీటి శాతం అడుగుఅంటుతున్నదని అయితే ఇప్పుడు తీయక పోవడం వలన కృష్ణా జలాలు నిలువ ఉండకపోవడం వలన సాగునీటికి, తాగునీరుకి, రైతాంగానికి, ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. రెండు బ్రిడ్జను మరమ్మతులు చేయించాలని కోరారు. కృష్ణా నదిలో పూడిక తీసేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించాలని పలు అంశాలను వివరించారు.

పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలేమీ లేవు

ఎపి బడ్జెట్‌పై టిడిపి నేతల అసహనం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభూత కల్పనకు దగ్గరగా ఉందని, సరైన అంచనాలు లేకుండా బడ్జెట్ కేటాయించారని వాస్తవ ఖర్చుతో పోలిస్తే భారీ వ్యత్యాసం ఉందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ వ్యాఖ్యనించారు. గురువారం తెదేపా కార్యాలయంలో నిర్వహిం చిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ నిర్ణీత దిశలో ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించే ప్రధాన సాధకం వార్షిక బడ్జెట్ అనిఅంత ప్రాధాన్యత కలిగిన బడ్జెట్లను రూపొందించి అమలు పరచటం పట్ల ఎంతో చిత్తశుద్దితో వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిందాన్నారు. గత ఐదేళ్లుగా ఎంతో నిర్లక్ష్యాన్ని ప్రదర్శస్తూ వచ్చిందని విమర్శిం చారు. ముఖ్యంగా మైనార్టీలకు ఈ బడ్జెట్‌లో దగా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. బుగ్గన అంకెలతో గారడీ చేస్తున్నాడని,13వేల కోట్ల రెవెన్యూ లోటును..రూ.44వేల కోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గానదేనన్నారు. పన్నుల బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్తదనం ఏమీ లేదన్నారు. వైసీపీ హయాంలో ఏపీలో అప్పులు రెట్టింపు అయ్యాయని ప్రస్తుతం ఏపీ అప్పు రూ.11.58 లక్షల కోట్లని 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు పెరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు న్యాయవాదులు.ఎసై. ఖలీల్,ప్రసాద్ రెడ్డి,కామిని మలికార్జున,మధు సుదన్ రెడ్డి, మిద్దె హుస్సేనీ,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతన్న మాజీ మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్

అడ్డూ, అదుపూ లేని ప్రభుత్వ అప్పులు : మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూర్ : వైసిపి ప్రభుత్వం లూటీ కోసమే అప్పులు చేస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఊబిలోకి నెట్టిందని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి విమర్శించారు. ఎపి బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దారుణ మైన అప్పుల ఊబిలోకి వెళుతోందని గత నాలుగేళ్లుగా ఏకరవు పెడుతున్నా ప్రతిపక్షాలపై విరుచు కుపడటం తప్ప

మిగతా 6వ పేజీలో...

వాస్తవికతకు దూరంగా బడ్జెట్ : సిపిఎం



నంద్యాల కలెక్టరేట్ : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు అందు బాటులో లేదని మాటలు గొప్పలు తప్ప వాస్తవికతకు దగ్గరగా బడ్జెట్ లేదని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఓట్ ఆన్ అకౌంట్ అకౌంటు బడ్జెట్ రెండు లక్షల 86 వేల కోట్లతో ప్రవేశపెట్టిందని అందులో లోటు బడ్జెట్ కూడా ఎక్కువగా ఉందని రాబడి తక్కువ, ఖర్చులు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఆర్థిక మంత్రి గొప్పలు చెప్పుకోవడం తప్ప కొత్త పథకాలు గాని రాష్ట్ర అభి వృద్ధికి పథకాలు గాని ఏమీ లేవని తెలిపారు. ఐదేళ్ల కాలంలో చేసిన పనులు వల్లే వేయడం తప్ప రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాలు లాంటి పథకాలకు ఎలాంటి కేటాయింపులు లేవని,ప్రత్యేక హెూదా గురించి ప్రస్తావించలేదని కేంద్ర ప్రభుత్వము ప్రత్యేక హెూదా ఇవ్వకున్నా కేంద్ర ప్రభుత్వ సహకారం బాగుందని చెప్పుకున్నారని ఏద్దేవా చేశారు. ఈ బడ్జెట్ కేవలం గొప్పలు చెప్పు కోవడం తప్ప ప్రజలకు మేలు చేసే బడ్జెట్ కాదని రమేష్ కుమార్ ప్రకటనలో తెలిపారు.అంగన్వాడీలకు, మున్సిపల్ కార్మికులకు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను బడ్జెట్లో నిర్దిష్ట ప్రతిపాదనలు చూపలేదన్నారు.

క్రికెట్ టీం విద్యార్థులకు టీ షర్ట్ లను బహుకరిస్తున్న మున్సిపల్ చైర్మన్

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజయం సాధించాలి

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో విజయం సాధించాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆకాంక్షించారు. గురువారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాల యంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ కి సెలెక్ట్ అయిన వైఎస్ నగర్ సచివాలయం కు చెందినటువంటి విద్యార్థినిల క్రికెట్ టీంకు టీ షర్ట్స్ లను బహుకరించి అల్ ద బెస్ట్ చెప్పి మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ ఈనెల 10 తారీకు వైజాగ్‌లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొంది విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కౌన్సిలర్లు ఆర్ట్ రమణ,మేకలవిమల,వైస్సార్సీపీ నాయకులు మేకలనాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ

కులగణన సర్వేను వేగవంతం చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పాములపాడు

కులగణనను, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీవో సరస్వతి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం ఎంపీడీవోగా సరస్వతి బాధ్యతలు చేపట్టాక పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ఎంపీ డీవో గ్రామాలలోని సమస్యల పట్ల సమీక్ష నిర్వహించారు. కులగలను వేగవంతం చేయా లని అలాగే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వేసవికాలం వస్తున్నందున తాగునీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈతో కలిసి సమస్య పరిష్కారానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు విధుల పట్ల అలస త్వం వహించరాదని సమయపాలన పాటిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగార్జున్ రెడ్డి, పుల్లయ్య, కృష్ణప్రియ, శివలింగం, కాజా పాల్గొన్నారు.

డి ఈ ఓ కు వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్ ఎఫ్ ఐ నాయకులు

బృందావనం పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వెలుగోడు మండల కేంద్రంలో ఉన్నటువంటి బృందావనం ఇంగ్లీష్ ప్రైవేట్ యూపీ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షులు డొక్కా కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆధారాలతో డిఈఓకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వెలుగోడు మండల కేంద్రంలోని బృందావనం ఇంగ్లీష్ ప్రైవేట్ యూపీ స్కూల్ ప్రభుత్వ నిబంధనలకు పూర్తి వ్యతిరేకంగా నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ముఖ్యంగా రేకుల షెడ్డులో విద్యాసంస్థ నడప రాదని ఉన్న కూడా బృందావనం ప్రైవేట్ స్కూల్ కంచె రేగుల షెడ్డు పచ్చని గుడ్డతో తరగతి గదిలో ఏర్పాటు చేసి విద్యా సంస్థ నడుపుతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూన్నారని డిఈఓకు పిర్యాదు చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎస్ఎఫ్ఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కిరణ్ , నాయకులు రాజుతదితరులు పాల్గొన్నారు.

షాదీ ఖానా నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి : ఎస్‌డిపిఐ

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని గాజులపల్లె గ్రామంలోని ఉర్దూఘర్ షాదీ ఖానా నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేయాలని ఎస్‌డిపిఐ పార్టీ స్టేట్ ట్రెజరీ సయ్యద్ ఫజుల్లా డిమాండ్ చేశారు. గురువారం గాజులపల్లె గ్రామంలోని 2011 సంవత్సరంలో ఉర్దూఘర్,షాదీ ఖానా నిర్మాణ పనులకు రూ.10 లక్షల అంచనాతో, 2019లో రూ.25 లక్షల అంచనాతో శంకుస్థాపన చేసి పూర్తి చేయకుండా వదిలివేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారి అధికారంలోకి వచ్చిన, ముస్లిం మైనారిటీలకు ఎటువంటి న్యాయం జరగడం లేదని, గత 15 సంవత్సరాలుగా షాది ఖానా నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా ఉండిపోయిందని, ఇప్పటికైనా ఆగిపోయిన షాది ఖానా నిర్మాణ పనులు ప్రారంభించి, ముస్లిం మైనారిటీలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఐ నంద్యాల డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మహబూబ్ బాషా, ఎస్‌డిపిఐ డిస్టిక్ కమిటీ మెంబర్ ఖాజా హుస్సేన్,రఫీ,ఫక్రుద్దీన్,ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌డిపిఐ నాయకులు

రాష్ట్రంలో గ్రామస్థాయిలో అభివృద్ధి

- ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

గ్రామస్థాయిలో అభివృద్ధి పరిపాలన వైయస్సార్ పార్టీకే సాధ్యమని బేతంచర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల రాష్ట్ర డైరెక్టర్ బాబుల్ రెడ్డి, ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి అన్నారు. గురువారం బేతంచెర్ల మండలం పరిధిలోని కొలుములపల్లి, సిమెం ట్ నగర్ గ్రామాలలో సచివాలయం, వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, ఎస్సీ కమిటీ హాల్, ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో రాష్ట్ర ప్రజల క్షేమాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. మరొకసారి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన ఆస్వాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ మురళీకృష్ణ, మాజీ మద్దిలేటి స్వామి చైర్మన్ బీరేలి నాగేశ్వర రెడ్డి, సొసైటీ సింగల్ విండో అధ్యక్షుడు రుద్రవరం నారాయణ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ఎద్దుల సురేంద్ర నాథ్ రెడ్డి, గూని నాగరాజు, పిపి తిమ్మయ్య, కౌన్సిలర్ ప్లాట్ల దస్తగిరి, కౌన్సిలర్ ఇబ్రహీం,బుగ్గన కుమార్ రెడ్డి, సర్పంచ్ చిన్న మద్దమ్మ,ఎంపీటీసీ మరియమ్మ, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు గొర్లగుట్ట వెంకి రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి, మర్రికుంట మురళీధర్ రెడ్డి, బుగ్గన కృష్ణారెడ్డి, రమేష్, చిన్న బుజ్జన్న, సునీల్ రెడ్డి, బ్రహ్మేశ్వరయ్య, నాగార్జున రెడ్డి, మధు రెడ్డి, సురేష్ రెడ్డి, ఎద్దు లన్న, తిమ్మయ్య, సుధాకర్ రెడ్డి, చిరంజీవి, గూని నాగేశ్వరరావు, హెచ్ కొటాల రవి, రంగాపురం తిమోతి, తిమ్మారెడ్డి, చంద్రశేఖరయ్య, కాంట్రాక్టర్ ఖాదర్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ రామ్మోహన్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి

పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలేమీ లేవు

5వ పేజీ తరువాయి..

ఏ మాత్రం దిద్దుబాటు చర్యలు తీసుకోలేదన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వాస్తవ ఆర్థిక పరిస్థితిని విశ్లేషించకుండా పదే పదే అబద్ధా లను వల్లెవేస్తు న్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్, క్రిసిల్ లాంటి సంస్థలు తీవ్రంగా హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థల్లో ఏపీ 8వ స్థానం నుంచి 11 వ స్థానానికి పడిపోయిందని చెప్పారు.

అంకెల గారడీగా బడ్జెట్ : ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్యాపిలి : బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ అని రాష్ట్రాన్ని అప్పలపాలు చేసి రాష్ట్ర ప్రభుత్వ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు టిడిపి నాయకులతో కలిసి తెలుగుదేశంపార్టీ విలేకర్ల సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత ఖర్చు పీసనారంత అని రూ.13వేల కోట్లు రెవెన్యూ లోటును... రూ.44వేల కోట్లకు, 35వేల కోట్ల ద్రవ్య లోటును రూ.60వేల కోట్ల కు పెంచిన ఘనత బుగ్గనదే అన్నారు. పన్నులు బాదుడు తప్ప బడ్జెట్‌లో కొత్త అంశాలు ఏమి లేవన్నారు. ప్రస్తుతం ఏపి అప్పులు రూ.11.58 లక్షల కోట్లు, మద్యం బాండ్లు రూ.16,000 కోట్లు. కార్పోరేషన్ హామీలు 1,10,603 కోట్లు. కార్పోరేషన్ తనఖాలు రూ.94,928 కోట్లు.డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లు. కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు రూ.95,400 కోట్లు వైసిపి ప్రభుత్వంలో ఏపి అప్పులు రెట్టింపు అయ్యాయన్నారు. 2019లో టిడిపి తీసుకున్నా దాని కంటే 4రెట్లు అప్పు అయిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ధరలు పెంపు, పన్నుల భారం, రిజిస్టర్ ఫీజు పెంపు, విద్యుత్ చార్జీలు పెంపుతో రాష్ట్ర ప్రజలు నలిగి పోతున్నారన్నారు. పే రుకే బీసీ సంక్షేమం సబ్ ప్లాన్ నిధులు రూ.75వేల కోట్లు దారి మళ్లింపు,30 పథ కాలు రద్దు చేశారని అన్నారు. ఈ సమావేశంలో రాఘవేంద్ర, వెంకటేశ్వర రెడ్డి, సుధా కర్ గుప్తా, ప్రసాద్ రెడ్డి, రామ్మోహన్ యాదవ్, చల్లా వీర, కొంగనపల్లె మధు, ధనం మధు,మల్లి కార్జున,నాగేంద్ర,ఎస్ కె వలి, బ్యాంకు శీను, శివ కిషోర్ పాల్గొన్నారు.

పన్నుల బాదుడు తప్ప కొత్త అంశాలేమీ లేవు

- మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె : పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవని, బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీ అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బడ్జెట్ మొత్తం అంకెల గారడీ తప్ప, పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ప్రభుత్వం నూలు,రంగులు, ముడిసరుకులపై సబ్సిడీలు రద్దు చేయడం దారుణం అన్నారు.

చిన్నవంగలిలో నీటి కష్టాలు

- ట్యాంకర్లతో సరఫరా చేసిన భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని చిన్నవంగలి గ్రామంలో తాగునీటి కొళాయిల ద్వార రంగు మారిన కలుషిత నీరు వస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. రోగాల బారిన పడతామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వారం రోజులుగా రంగు మారిన నీరు వస్తుం డటంతో ప్రజలు నీరు తాగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నీరు తాగితే రోగాలు రావా అంటూ ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో నీటి సమస్యను తెలుసుకున్న గ్రామ టీడీపీ నాయకులు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లారు. భూమా అఖిల ప్రియ స్పందించి గ్రామంలో ట్యాంకర్ల ద్వారా నేటి సమస్యను తీర్చాలని గ్రామ టిడిపి నాయకులకు ఆదేశించారు. గురువారం ట్యాంకర్లతో మంచి నీటిని సరఫరా చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా ఏ అవసరం వచ్చిన వారికి అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు లక్కిరెడ్డి నరేంద్ర రెడ్డి, తల్లపురెడ్డి నర్సిరెడ్డి, వేమిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి, వేమిరెడ్డి వంశీ, శ్రీరాములు, బంగారు పని బాష, చింతమండ్ల బాష రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తాసిల్దార్ మురళీమోహన్ సిబ్బంది

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన

ప్రజాశక్తి - రుద్రవరం

మండల పరిధిలోని పలు గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో ఉన్న మౌలిక వసతులపై తహశీల్దార్ మురళీమోహన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దకంబలూరు, చిన్న కంబలూరు, పేరూరు, చిలకలూరు, బి నాగిరెడ్డిపల్లి, మాచినేనిపల్లి, కొండమా యపల్లె, నక్కల దీన్నే, చందలూరు, మందలూరు, రుద్రవరం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలో వసతులపై పరిశీలించామన్నారు. పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే బూతు లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు పోలి కేంద్రాల్లో వసతులు తదితర అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బిఎల్ఓ లకు సూచించామని తహశీల్దార్ తెలిపారు. ఆయన వెంట వీఆర్వోలు మల్లేశప్ప, వెంకటేశ్వర్లు, వెంకట నారాయణ, నీలకంఠేశ్వరరావు, ఫక్రుద్దీన్, వెంకటరమణ, యువకాంతు, నాగ నరసింహుడు, సచివాల సిబ్బంది, సేవకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

వైసిపి నేతలు టిడిపిలోకి చేరిక

టిడిపిలో చే రుతున్న వైసిపి పార్టీ శ్రేణులు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైల మండలం సున్నిపెంటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీ అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో దాదాపు 50 కుటుంబాలు ఆంజనేయస్వామి గుడి వెనకవైపులో బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేశారు. ఈ చేరికలు శ్రీశైల మండలం వికలా ంగుల సంఘం అధ్యక్షులు జహనాభి ఆధ్వర్యంలో కాశమ్మ, రహిమ, పుట్టా లమ్మ, ఇమామ్, బి. దరగయ్య, కరిముల్లా తోపాటు టిడిపిలో చేరారు. అలాగే పూర్ణానంద ఆశ్రమం దగ్గర జి ట్రైబ్ గృహలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాల పంచుతూ ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. స్థానిక టిడిపి నాయకులు లింగాల గట్టు సుబ్బారాయుడు, జంకె రామ సుబ్బారెడ్డి, అడుసుమల్లి సుబ్బారావు, మీనిగ శీను మహిళలు అదే సంఖ్యలో పాల్గొన్నారు .

సచివాలయాల వారిగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ : జిల్లా రిజిస్టర్

ప్రజాశక్తి - కొత్తపల్లి

సచివాలయంలో మాట్లాడుతున్న జిల్లా రిజిస్టర్

మండలంలోని అన్ని సచివాలయాల వారిగా లబ్ధిదారులకు చెందిన ఇళ్లపట్టాలను రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా రిజిస్ట్రార్ చెన్నకేశవ రెడ్డి తెలిపారు. గురువారం మండ లంలోని ముసలి మడుగు, గుమ్మడాపురం, శివపురం, గోకవరం, నందికుంట గ్రామ సచివాలయాలతో పాటు కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల్లో సాంకేతిక లోపం కారణంగా జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచి పోయిందన్నారు. ఆ సమస్యను తొలగించేందుకు సిబ్బందితో కలసి అన్ని సచివాలయాలు సందర్శించి సమస్యను పరిష్కారం చేశామన్నారు. ప్రస్తుతం జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ అన్ని సచివాలయాల్లో ప్రారంభమైందన్నారు. లబ్ధిదారులకు ఈ విషయాన్ని తెలియజేసి గ్రామవలంటీర్లు లబ్ధిదారుల పేరుపై రిజిస్ట్రేషన్ చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు సూచిం చారు. ఇప్పటి నుంచి ఏ సమస్య ఉండదు కనుక రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈయనతో పాటు సబజిస్ట్రార్ ఆదినారాయణ, ఎంపీడీఓ జవహర్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ భాష, సిబ్బంది తదితరులు ఉన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పోస్టాఫీస్ పథకాలపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండ లంలోని చింత కొమ్మదిన్నె గ్రామంలో ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్స్పెక్టర్ మౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన కోసం గురువారం ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ మాట్లా డుతూ గ్రామీణ ప్రజలకు గ్రామీణ తపాలా జీవిత బీమా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. టైం డిపాజిట్, సుకన్య సమృద్ధి ఖాతా, ఆర్డీ ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు పెద్దరాజు ముని శ్రావణి, నాగేంద్ర, మహినూర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణకు విరాళం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం భక్తులకు అందిస్తున్న అన్నప్రసాద వితరణకు గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర నల్గొండకు చెందిన మంచికంటి భాస్కర్ రూ. 1,01,116 విరాళాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన కె.సూర్య నారాయణ రూ.1,00,116 విరాళాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేశారు. ఈ విధంగా విరాళం అందజేసిన దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను అందజేసినట్లు అధికారులు తెలిపారు.

కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి

డోన్ : వచ్చే ఎన్నిక లలో తెలుగుదేశం పార్టీని గెలిపించు కోవాలని డోన్ నియో జకవర్గ టిడిపి యువ నాయ కులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి అన్నారు. గురువారం డోన్ పట్టణంలోని 25వ వార్డు పోఛా సర్కిల్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డోన్ నియో జకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి,డోన్ నియో జకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు హాజ రయ్యారు. అ నంతరం వార్డులో టిడిపి నాయకులు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ,రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలిచిన తరువాత అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టిడిపి టిఎన్ టియుసి అధ్యక్షులు అజీజ్,నంద్యాల జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,డోన్ పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చక్రపాణి గౌడ్,డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు,డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్,యూనిట్ ఇంచార్జ్ నీలం ప్రభాకర్ వార్డు నాయకులు పట్టణ టిడిపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి అలీబాబా,జంగాల బాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీకే యువత ఓటు వేయండి

- మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అభివృద్ధి కోసం పాటుపడే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి యువత తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం పట్టణంలోని రామలింగారెడ్డి కళ్యాణ మండపంలో యువతతో ఏర్పాటు చేసినటువంటి ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అఖిలప్రియ మాట్లాడుతూ మీ ఓటు విధ్వంసానికి కాదు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకు ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారనీ ప్రశ్నించారు. డిగ్రీ చదివిన విద్యార్థులను వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి వారికి రూ.5000ల జీతంతో అనేక పనులు చేయించుకుంటూ ఊడిగం చేపించుకుంటున్నారని ఆమె విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని యువతకు ఆళ్లగడ్డ చుట్టుపక్కల పరిధిలోనే ఐదు సంవత్సరాలకు 25,000 ఉద్యోగాలతోపాటు రెండు పరిశ్రమలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర మొత్తం మీద నారా లోకేష్ నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. మండలానికి ఒక అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేపిస్తామని హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి యువత తమ ఓటు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా యువ నాయకులు భార్గవ రామ్, ఏపీ వారియర్స్ టీం మాజీ జెడ్పిటిసి చాంద్ బాషా, సల్ల నాగరాజు యాదవ్, రాజశేఖర్ రెడ్డి, ఉల్లి వెంకటసుబ్బయ్య, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు పిఎస్‌లు విధుల్లో ఉండాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలలో జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిఅయ్యేవరకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తప్పకుండా విధుల్లో ఉండాలని ఎంపీడీఓ జవహర్ బాబు సూచించారు. గురువారం సాయంత్రం మండల పరిధిలోని గువ్వలకుంట్ల సచివాలయాన్ని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్లను, రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి పూర్తిచేయించాలన్నారు. లబ్ధిదారుల వివరాలు తప్పులేకుండా చూసి రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ఎవ్వరుకూడా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈయనతోపాటు వీఆర్వో చంద్రశేఖర్, సచివాలయ పంచాయతీ కార్యదర్శి నాగర్జున, తదితరులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కొత్తూరులో 12న టెంకాయల అంగళ్ళ కు వేలం

ప్రజాశక్తి - పాణ్యం

మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ కొత్తూరు సుబ్బారాయుడు స్వామి వారి సన్నిధిలో ఈ నెల 12న ఒక సంవత్సర కాలానికి టెంకాయల అంగళ్ళ కు, గాజుల, పూల అంగళ్ళ నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గాజుల పూల అంగళ్ళకు పదివేల రూపాయలు,అలాగే టెంకాయల అంగళ్ళ కు ఒక లక్ష రూపాయలు దరవత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని,హెచ్చు పాటదారుడు వెంటనే పాడిన మొత్తం చెల్లించాలని మిగతా నియమ నిబంధనలు పాట సమయంలో అనుసరించాలని కోరారు. ఈ వేలం పాట ద్వారా వచ్చిన ఆదాయంతో దేవస్థానం అభివృద్ధి చెంది భక్తులకు మరింత సేవ చేయుటకు అవకాశం లభిస్తుందని, ఆశావాహులు వేలం పాటలో పాల్గొనాలని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

10న ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - పాణ్యం

ఈ నెల 10 వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక బొమ్మల దేవాల యం నందు వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంను పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా అందిస్తున్నట్లు ఏపిఎం ప్రసాద్,మండల అధ్యక్షురాలు హుస్సేన్ బీ తెలిపారు.పొదుపు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పారువేట పల్లకికి గంగుల ఫణికృష్ణారెడ్డి పూజలు

- వెయ్యి మందికి అన్నదానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఉత్సవ పల్లకిని మోస్తున్న గంగుల ఫణి కృష్ణారెడ్డి

అహెూబిల లక్ష్మీ నరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా ఉత్సవ పల్లకి పట్టణంలోని పలు తెలుపుల వద్ద పూజలు అందుకుంటుంది.. అందులో భాగంగా గురువారం ఉత్సవ పల్లకి పట్టణంలోని ప్రతాప్ థియేటర్ తెలుపు వద్దకు చేరుకుంది. మాజీ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాప్ రెడ్డి తనయుడు గంగుల ఫణి కృష్ణారెడ్డి పల్లకిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.